



చిత్తూరులో బస్సు దహనం ✫ తిరుపతిలో మోహన్‌బాబు భారీ ప్రదర్శన

ఎగిసిన నిరసన జ్వాలలు



తిరుపతిలో



# బీభత్సం!

చిత్తూరు, తిరుపతి - న్యూస్‌టుడే



కాణిపాకంలో గాలిముద్దుకృష్ణమనాయుడు, మహదేవనాయుడు, తదితరులు

## ✦ కొనసాగిన ఆందోళనలు, రిలే దీక్షలు

## ✦ వాహనాల ధ్వంసం ✦ జిల్లావ్యాప్తంగా నేతల అరెస్టులు ✦ ఇద్దరి ఆత్మహత్యాయత్నం

**తె**దేపా ఆందోళన మంగళవారం నాడు ఉద్ధృతరూపం దాల్చింది. ప్రజాప్రతినిధులను తరలించిన తీరుకు నిరసనగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పలుచోట్ల వాహనాలను ధ్వంసం చేశారు. బీభత్సం సృష్టించారు. చిత్తూరులో ఆర్టీసీబస్సుకు నిప్పు పెట్టారు. నిరసన జ్వాలలు ఉవ్వెత్తున ఎగిశాయి. పార్టీలకతీతంగా పలునేతలు చంద్రబాబు అరెస్టును ఖండించారు. బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చాలాచోట్ల ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, బ్యాంకులు మూతపడ్డాయి. రహదారుల దిగ్బంధం కొనసాగింది. రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. సోనియా, మహారాష్ట్ర సీఎం దిష్టిబొమ్మలను దహనం చేశారు. నగరి ఎమ్మెల్యే ముద్దుకృష్ణమనాయుడు, జిల్లా అధ్యక్షుడు మహదేవనాయుడు దీక్షా శిబిరాలను సందర్శించారు. కార్యకర్తలను పరామర్శించి, వారికి మద్దతు పలికారు. మహారాష్ట్ర ప్రభుత్వ చర్యలను ఖండించారు.

● తిరుపతిలో సినీ నటుడు మోహన్‌బాబు భారీ ర్యాలీ చేశారు. ఇందులో శ్రీవిద్యానికేతన్ విద్యార్థులు పాల్గొన్నారు. చంద్రబాబుకు సంఘీభావం తెలిపారు. ఎన్టీఆర్ విగ్రహం నుంచి ప్రారంభమైన ర్యాలీ.. గాంధీ రోడ్డు వరకు కొనసాగింది. తెదేపా నాయకుడు నీలం బాలాజీ ఆమరణ దీక్ష మూడోరోజుకు చేరింది. బస్సు ధ్వంసం కేసులో చిత్తూరులో 10మంది పార్టీ నాయకులను అరెస్టు చేశారు. న్యాయమూర్తి

...మిగతా 7లో